India Media Monitor

Eenadu

Wonder in hand

Date: 21/12/2013 | Edition: Hyderabad | Page: 10 | Source: Bureau | Clip size (cm): W: 26 H: 19

Clip: 1 of 1

అరచేతిలో అద్భుతం

చరవాణిలో సరికొత్త సాఫ్ట్‌వేర్ల రూపకల్పన ● వినూత్న ఆవిష్కరణలతో ఆకట్టుకుంటున్న యువ వ్యాపారులు

స్త్రీలకు అభయం...

మహిళలు ఆపద సమయంలో తమ స్నేహితులకు సమాచారం చేరవేసేందుకు ఇటీవల మార్కెట్‌లోకి పలు మొబైల్ అప్లికేషన్లు వచ్చాయి. ఆపదలో ఉన్నవేళ ఫోన్‌లో మీట నొక్కితే వెంటనే సదరు మహిళ సంబంధీకులకు సమాచారం వెళ్తుంది. వారు దూరంలో ఉంటే వెంటనే వచ్చి ఆమెను కాపాడటం కష్టం. ఇన్‌స్టైర్ కంపెనీ వారు కొత్తగా రూపొందించిన అభయం అనే మొబైల్ అప్లికేషన్ ఉంటే చాలు ఆపదలో ఉన్న మహిళ ఫోన్‌లో మీట నొక్కితే సంబంధీకులకు సమాచారం వెళ్లడంతో పాటు ఆమె ఉన్న ప్రాంతంలోని సమీప పోలీస్ స్టేషన్, జీపీ ధానశ్రతోపాటు సెల్‌ఫోన్ టవర్‌ల సమాచారం వెళ్తుంది. ఆ టవర్ పరిసరాల్లో ఉన్న ప్రతి ఒక్కరి ఫోన్‌కు మహిళ ఫలానా చోట ఆపదలో ఉన్నట్లుగా సమాచారం వెళ్తుంది. ఆయా ఫోన్‌లోకి సమాచారం వెళ్లగానే ప్రత్యేక రింగ్‌టోన్ వినిపించేలా దీన్ని రూపొందించినట్లు కంపెనీ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. త్వరలోనే ఈ అప్లికేషన్‌ను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టనున్నట్లు ఆయన చెప్పారు.

మాదాపూర్, న్యూస్‌టుడే

ప్రస్తుత వ్యాపార ప్రపంచంలో ఏదైనా వినూత్నంగా చేయగలిగితేనే గుర్తింపు ఉంటుంది. అలాంటి అద్భుతమైన ఆవిష్కరణలతో చూపరులను ఆలోచింపజేస్తున్నారు పలువురు బేత్సాహిక వ్యాపారులు. సరికొత్త సాఫ్ట్‌వేర్లు రూపొందించి ఐటీ రంగంలో సూతన ఒరవడిని తెస్తున్నారు. మానవాళికి ఉపయోగపడే అధునాతన పరిజ్ఞానాన్ని సొమ్ముడికే సైతం అందుబాటులోకి తెచ్చేందుకు వారు చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసలు అందుకుంటున్నాయి. పలువురు యువకులు రూపొందించిన సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు, మొబైల్ అప్లికేషన్లను మాదాపూర్‌లోని హెచ్‌ఐసీసీలో ఏ సంస్థ ఏర్పాటు చేసిన ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్‌లో ప్రదర్శనకు ఉంచారు.

సెల్‌ఫోన్‌లో కేస్‌షీట్ వివరాలు

సాధారణ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేరితే ఆరోగ్య పరిస్థితికి సంబంధించి వైద్యులు ప్రత్యేకంగా ఆరేడు పేజీల కేస్ షీటు తయారు చేస్తారు. సదరు షీటును ఎళ్లతరబడి ఇంట్లో భద్రపర్చుకోవాలి. 'క్యార్డ్' అనే అప్లికేషన్ డౌన్‌లోడు చేసుకుంటే చాలు. రోగికి సంబంధించి కేస్‌షీట్‌ను ఫోన్‌లోనే నమోదు చేసుకోవచ్చు. రోగి తన ఫోన్‌లో కేస్‌షీట్ వివరాలు చూసుకోవచ్చు. ఈ అప్లికేషన్‌తో ఏదైనా ప్రమాద సమయంలో ఫోన్‌లో చిన్న మీట నొక్కితే చాలు మనం ఎక్కడ ప్రమాదంలో ఉన్నామో ఎలాంటి ప్రమాదంలో ఉన్నామో వెంటనే సమీపంలోని ఆస్పత్రికి సమాచారం వెళుతుందని కంపెనీ ప్రతినిధి రాహుల్‌రెడ్డి తెలిపారు.

చిన్న కార్డుతో పూర్తి సమాచారం

సాధారణంగా విజిటింగ్ కార్డు మీద కేవలం ఆతని పేరు, హోదా, కార్యాలయం, ఇంటి చిరునామా లాంటి వివరాలు మాత్రమే ఉంటాయి. అంతకి సంబంధించిన పూర్తి బయోడేటా, వీడియో క్లిప్‌లు, ఫోటోలు.. ఇలా అన్ని వివరాలు ఒక్క కార్డుపై ముద్రించడం కష్టం. మెర్‌క్యూస్ అనే కంపెనీ వారు కొత్తగా రూపొందించిన 'కార్' అనే అప్లికేషన్ వినూత్నంగా ఉంది. కార్ అప్లికేషన్‌లోకి వెళ్లి మన పేరు, ఇతర వివరాలు, వీడియోలు, ఇలా మనకు సంబంధించిన ఏదైనా సమాచారం ముందుగా స్కాన్ చేసి ఉంచాలి. కొత్తవారికి చిన్న కార్డుపై బ్యాడ్ పెట్టి చూపిస్తే సరి కార్డులో స్కాన్ చేసిన పూర్తి సమాచారం తెలిసిపోతుంది. ఈ అప్లికేషన్‌ను త్వరలోనే మార్కెట్‌లోకి విడుదల చేయనున్నట్లు కంపెనీ ప్రతినిధి హసన్‌అలీఖాన్ తెలిపారు.

కోడ్ ఆధారంగా చిరునామా...

మన ఇంటికి కొత్త వారు రావాలంటే ఫోన్‌లో చిరునామా చెబుతాం. ఇంటి దగ్గర ఉన్న ల్యాండ్‌మార్క్ తెలుపుతాం. అలాగే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చిన వారికి సదైన చిరునామా చెప్పాలంటే ఫోన్లో వివరాలు మళ్లీ మళ్లీ చెప్పాలి. జిప్ పిఐర్ అనే అప్లికేషన్‌ను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని అందులోకి లాగిన్ అయి మన చిరునామా వివరాలను నమోదు చేసుకోవాలి. దీంతో మన చిరునామాకు సంబంధించి ప్రత్యేక కోడ్ వస్తుంది. ఎవరైనా స్నేహితుడికి మన చిరునామా చెప్పాలంటే సదరు 8 అక్షరాల కోడ్ వారికి సంక్షిప్త సమాచారం పంపిస్తే చాలు. వెంటనే ఆతని ఫోన్‌లో మన ఇంటికి రావాల్సిన రూట్‌మ్యాప్ ప్రత్యక్షమవుతుంది. రోడ్డు మార్గం కూడా కనిపిస్తుంది. 15 రోజుల క్రితమే ఇది మార్కెట్‌లోకి విడుదల చేసినట్లు పజి కార్తీక్ చెప్పారు.

మరిన్ని చిత్రాలు www.eenadu.netలో

అవార్డుల ప్రదానం...

టై ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన వీడియోగ్రఫీ పోటీలో గెలుపొందిన ఉత్తమ స్టార్టప్ కంపెనీలకు అవార్డులు అందజేశారు. గ్రామెనర్, త్రిలోపీలియ, ట్రాన్‌సెల్, టామీజమ్స్ కంపెనీలు అవార్డులు దక్కించుకున్నాయి. ఆయా రంగాల్లో ఉత్తమ సేవలందించినందుకు గాను మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ నాగరాజన్ విఠల్, మాజీ క్రికెటర్ వెంకటపతిరాజు, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, పారిశ్రామిక వేత్త గల్లా రామచంద్ర నాయుడులకు 'అన్‌సంగ్ హీరోస్' పేరిట అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో టై ప్రతినిధులు మురళి ముక్కపట్లు, ప్రవీణ్‌గాంధీ, జె. ఎ.చౌదరి, శ్రీనిరాజు తదితరులున్నారు.

పురస్కారాలు అందుకుంటున్న పుల్లెలగోపీచంద్, వీఐఎన్ లక్ష్మణ్, గల్లారామచంద్రనాయుడు, నాగరాజన్ విఠల